# తండ్రిలేని యువతి పెళ్లికి సమతా ఫౌండేషన్ చేయూత

**రూ.5 వేల ఆర్థిక సాయం అందజేత**
**ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తాం: డా. మార్వల్ దుర్గం నగేష్**
**సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం: చందనగిరి ప్రమీల**

అగ్ని ధార న్యూస్,( రామగుండం):



తండ్రిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద యువతి వివాహానికి సమతా ఫౌండేషన్ అండగా నిలిచింది. ఈ మేరకు మంగళవారం స్థానిక అన్నపూర్ణ కాలనీలోని సమతా గ్రంథాలయంలో రామగుండం ప్రాంతానికి చెందిన కల్లెడ దివ్య వివాహ ఖర్చుల నిమిత్తం దుర్గం ప్రమీల నగేష్ దంపతులు తమ ఫౌండేషన్ తరఫున రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పేదరికం కారణంగా ఏ ఆడబిడ్డ వివాహం ఆగిపోకూడదన్న ఉద్దేశంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని సమతా ఫౌండేషన్ చైర్మన్, సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్వల్ దుర్గం నగేష్ తెలిపారు. దివ్య తండ్రి అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ పోషణ బాధ్యతను తల్లి ఒక్కరే నిర్వహిస్తున్నారని, కుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించి తమ వంతు సాయంగా రూ. 5 వేల నగదు అందజేసినట్లు తెలిపారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ అవసరమైన సమయంలో ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**మానవతావాదులు ముందుకు రావాలి**

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు ఆపదలో ఉన్నప్పుడు దాతలు, మానవతావాదులు ముందుకు వచ్చి తమ వంతు సహాయం అందించాలని డా. దుర్గం నగేష్ పిలుపునిచ్చారు. పేదల కష్టాల్లో తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. ముఖ్యంగా తండ్రిని కోల్పోయిన నిరుపేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు సమాజం అండగా నిలవాలని కోరారు. సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో సామాజిక చైతన్యం, సమానత్వం కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమతా ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఆర్థిక, సామాజిక చేయూత అందిస్తున్నామని, సమతా గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు, యువతలో పఠనాసక్తి, సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. సేవ, సమానత్వం, మానవత్వమే లక్ష్యంగా భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని పేర్కొన్నారు.

**సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం**

సమతా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దుర్గం ప్రమీల మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు చేయూతనందించడం గొప్ప సామాజిక సేవ అన్నారు. పేదరికం కారణంగా ఏ ఆడబిడ్డ వివాహం ఆగిపోకూడదనే ఉద్దేశంతో సమతా ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు అభినంద నీయమని పేర్కొన్నారు. అవసరంలో ఉన్నవారిని గుర్తించి వారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమన్నారు. కరోనా కాలం నుంచి నేటి వరకు నిరుపేద కుటుంబాలు, విద్యార్థులు, అవసరంలో ఉన్నవారికి సమతా ఫౌండేషన్ అందిస్తున్న సహాయ సహకారాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. బలహీన వర్గాల అభ్యున్నతి, విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాల్లో సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయం నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు.

**కృతజ్ఞతలు తెలిపిన దివ్య**

తన ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న వెంటనే స్పందించి వివాహ ఖర్చుల కోసం రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించిన సమతా ఫౌండేషన్ ప్రతినిధులు దుర్గం నగేష్, ప్రమీల దంపతులకు పెళ్లికూతురు కల్లెడ దివ్య కృతజ్ఞతలు తెలిపారు. తన కుటుంబానికి అందించిన సహాయాన్ని ఎప్పటికీ మరువబోమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమతా ఫౌండేషన్ సభ్యులు చందనగిరి ప్రమీల, ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతికుమార్, రామటింకి విశ్వనాథ ప్రతాప్, బెక్కెం నిఖిల్ సాయి, హరక్షిత, పెళ్లికూతురు అక్క రవళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# పొలాన్ని కబ్జా చేసే వారిపై చర్యలు తీసుకోవాలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



కల్వకుర్తి పట్టణానికి చెందిన పంబల సుధాకర్ తన వ్యవసాయ భూమిలోకి కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి, జేసీబీలతో చెట్లను తొలగించారని ఆరోపిస్తూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తి పరిధిలోని సర్వే నెంబర్ 743/ఈలో తనకు 3.38 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని తెలిపారు. అయితే తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కొందరు వ్యక్తులు తన పొలంలోకి అక్రమంగా ప్రవేశించి జేసీబీల సహాయంతో పొలంలో ఉన్న చెట్లను తొలగించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే తాను పొలం వద్దకు వెళ్లి పరిస్థితిని పరిశీలించానని సుధాకర్ తెలిపారు. పొలంలో చెట్ల తొలగింపు విషయంపై జేసీబీ డ్రైవర్‌ను ప్రశ్నించగా, అక్కడే ఉన్న కొందరు వ్యక్తులు తనపై దురుసుగా ప్రవర్తించి దాడికి ప్రయత్నించారని ఆరోపించారు. అంతేకాకుండా తనను కులం పేరుతో దూషించి, చంపుతామని బెదిరించినట్లు సుధాకర్ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. తన భూమిలోకి అక్రమంగా ప్రవేశించి, తనపై దాడికి ప్రయత్నించి, కులం పేరుతో దూషించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులను ఆశ్రయించినట్లు సుధాకర్ తెలిపారు. భూమికి సంబంధించిన పత్రాలు, హక్కులపై కూడా అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. ఈ ఘటన నేపథ్యంలో పొలం వద్ద ఇరువర్గాల మధ్య కొంతసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలను శాంతింపజేశారు. అనంతరం ఇరువర్గాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనపై ఇరువర్గాల నుంచి ఫిర్యాదులు అందినట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదుల ఆధారంగా ఘటనపై విచారణ చేపట్టి, అందుబాటులో ఉన్న ఆధారాలు మరియు వాస్తవ పరిస్థితులను పరిశీలించిన అనంతరం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు. భూమి విషయంలో తలెత్తిన వివాదం నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ఇరువర్గాలకు సూచనలు చేసినట్లు సమాచారం.

## 11ఇంక్లైన్ మైన్ పై రక్షాబంధన్ వేడుకలు.




అగ్నిదార న్యూస్ గోదావరిఖని ఆగస్టు25

మంగళవారం రోజున రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని గోదావరిఖని,11వ ఇంక్లైన్ మైన్‌లో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించిన బీజేపీ రాష్ట్ర నాయకులు సోమారపు లావణ్య అరుణ్. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, అధికారులు మరియు సిబ్బందికి రక్షాబంధన్ సంప్రదాయ పద్ధతిలో రక్ష కట్టి,మిఠాయిలు తినిపించారు మరియు శుభాకాంక్షలు తెలియచేశారు . సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆత్మీయత, అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ పవిత్రమైన రక్షాబంధన్ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, సుఖసంతోషాలను ఉండాలనిఆకాంక్షిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ నాయకులు పిట్ సెక్రటరీ లక్ష్మణ్, వీరయ్య,పెద్దపల్లి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు భారతి, రేణుక, శ్రవణ్,రాజు, సురేష్,శంకర్ స్వామి,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు మానవాళికి జీవనధారం

**చని చెట్లు ప్రగతికి మెట్లు**
**వెంకటాపూర్ బి.జి.లో ఘనంగా వన మహోత్సవం**

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా,



జగదేవపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ బి జి గ్రామ పంచాయతీలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చెక్కల పరమేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చెక్కల పరమేశ్వర్ మాట్లాడుతూ పచ్చని చెట్లు మానవాళికి జీవనధారమని మానవాళి మనుగడకు చెట్లే ఆధారమని అన్నారు. గ్రామశీలో పచ్చదనం, పర్యావరణ పరిరక్షణను పెంపొందించేందుకు మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ పరమేశ్వర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాబు, టి.ఎ నవీన్ వార్డు సభ్యులు బాలరాజు జి.పి.ఓ. శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మెట్ వెంకటేష్, గ్రామస్థులు బాల్ సత్తయ్య సుధాకర్ దేవేందర్ మల్లేశం బాలనర్సు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## రఘుపతిపేటలో ఘనంగా వన మహోత్సవం

**స్థానిక ఎంపీడీవో తో కలిసి మొక్కలు నాటిన అదనపు కలెక్టర్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ దేవ సహాయం ముఖ్య అతిథిగా హాజరై మొక్కను నాటి వన మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దేవ సహాయం మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మండలంలో మొక్కలు అధికంగా నాటించే బాధ్యత స్థానిక ఎంపీడీవో ది అని వీటి పైన ప్రత్యేక దృష్టి సారించాలని భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి, క్రమం తప్పకుండా నీరు పోసి పెంచే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు, వాతావరణ మార్పుల ప్రభావాన్ని కొంతమేర తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం, ప్రతి గ్రామం మొక్కల సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామ పరిసరాల్లో వివిధ రకాల మొక్కలను నాటారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు మొక్కల సంరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గీత, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపీఓ సుగురు రాజు, ఏపీఎం పల్లె చంద్రయ్య, గ్రామ కార్యదర్శి భారతమ్మ, టీఏ సురేష్, ఎఫ్ఏ నరేందర్, ఉప సర్పంచ్, స్థానిక నాయకులు రవి, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో కృష్ణవేణిలో పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



అగ్నిధారన్యూస్ 8 కాలనీ ఆగస్టు25

ఎనిమిదవ కాలనీ లోని కృష్ణవేణి పాఠశాలలో బీజేవైఎం మండల శాఖ ఆధ్వర్యంలో ముందస్తు విద్యార్థులకు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు విద్యార్థులకు అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులచే నీవు నాకు రక్షా నేను నీకు రక్షా మనిద్దరం దేశానికి రక్షా అంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దేవేందర్, బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల శశికుమార్,జిల్లా సీనియర్ నాయకులు మూకిరి రాజు, ఐలవేని అనిల్ కుమార్,ఆకుల కుమార్ గౌడ్,లింగం నాయక్,జంజర్ల శ్రీనివాస్,అఖిల్ గౌడ్,శివ,బన్నీ,విక్కీ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలంలోని గుండూర్ గ్రామానికి చెందిన వడ్ల విమలమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు సర్పంచి అయిననేని లక్ష్మమ్మ ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ నాగయ్య, మాజీ ఉపసర్పంచ్ బండి లక్ష్మయ్య, వార్డు మెంబర్ రాజేందర్, పోతరపల్లి కృష్ణయ్య, పోతుగంటి నాగేంద్రం, తుప్పల సత్యనారాయణ, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ శాసన సభ్యులు జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి చేరుకున్న బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి జైపాల్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గూడూరు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి మాట్లాడుతూ,జైపాల్ యాదవ్ ప్రజలతో మమేకమై పనిచేసే నాయకుడిగా కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలను పొందారని అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. జైపాల్ యాదవ్ నాయకత్వంలో కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు. జైపాల్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,జిల్ల డిసిసిబి డైరెక్టర్ వెంకటేష్ గుప్తా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, భాస్కర్ రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పనిచేయాలి**
**సమావేశంలో సూచించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండలంలోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్స్ లో కల్వకుర్తి నియోజకవర్గ స్థాయి బి ఎల్ ఎ లతో విస్తృత సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా పార్లమెంటరీ ఇంచార్జి రాచమల్ల సిద్దేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరై బిఎల్ఎ లకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా రాచమల్ల సిద్దేశ్వర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో జరుగుతున్న మార్పులు, తొలగింపులపై పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో సుమారు 66 వేల ఓట్లు, రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల ఓట్లు తొలగించే ప్రయత్నం జరుగుతోందనే సమాచారం తమకు అందుతోందని పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రతి బి ఎల్ ఎ ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించి, అర్హత కలిగిన ఓటు ఏదీ అన్యాయంగా తొలగించ బడకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. ఈ నెల 27వ తేదీన ప్రతి గ్రామపంచాయతీలో నిర్వహించనున్న గ్రామసభల్లో పార్టీకి చెందిన బి ఎల్ ఎ లు, ముఖ్య నాయకులు సమన్వయంతో పాల్గొనాలని నాయకులు సూచించారు. గ్రామసభల్లో ఓటర్ల జాబితాను పరిశీలిస్తూ, అర్హులైన ఓటర్ల వివరాలను నిర్ధారించుకోవడంతో పాటు, ఏవైనా అభ్యంతరాలు లేదా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ప్రతి ఓటరును పరిరక్షించుకోవడం, ఓటర్ల జాబితాను నిరంతరం పరిశీలించడం పార్టీ శ్రేణుల బాధ్యత అని నాయకులు స్పష్టం చేశారు. ముఖ్యంగా బి ఎల్ ఎ లు తమకు అప్పగించిన బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వర్తిస్తూ, గ్రామస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి బూత్ పరిధిలో పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని, బి ఎల్ ఎ లు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఓటర్ల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో బి ఎల్ ఎ ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి బూత్‌లో ఓటర్ల జాబితాపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కొత్తగా అర్హత పొందిన ఓటర్ల వివరాలను పరిశీలించడంతో పాటు, జాబితాలో ఉన్న తప్పులు, అభ్యంతరాలను గుర్తించి నిబంధనల ప్రకారం అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి ముఖ్య నాయకులు, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బి ఎల్ ఎ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, ఓటర్ల జాబితా పరిశీలన, గ్రామసభల్లో సమన్వయంతో పాల్గొనడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అర్హత కలిగిన ప్రతి ఓటు పరిరక్షణే లక్ష్యంగా బి ఎల్ ఎ లు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆనంద్ కుమార్, మండల అధ్యక్షులు బెక్కర్ బాల్రెడ్డి, బట్టు కిషన్ రెడ్డి, హరికిషన్ లాల్, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకట గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తలసాని వెంకట చెల్మ రెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 7 నుంచి అసెంబ్లీ

**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాల సమయంలో ఈ సమావేశాలు నిర్వహించనుండటం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. తొలి రోజు సమావేశం అనంతరం స్పీకర్ నేతృత్వంలో జరిగే శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ భేటీలో ఉభయ సభలను ఎన్ని రోజుల పాటు నిర్వహించాలనే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం పలు కీలక బిల్లులు, విధానపరమైన నిర్ణయాలను సభ

